**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: **తేది :20.08.2015**

**విజయవాడ**

# ఆర్.టి.సి ఛార్జీల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలి!
# ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి!

బస్ ఛార్జీలు 15శాతం పెంపుదలకు ఆర్.టి.సి. చేసిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని సిపియం విజ్ఞప్తి చేస్తున్నది. వనరుల సమీకరణకు ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలని కోరుతున్నది.

ప్రైవేటు బస్సుల అక్రమ రవాణాను అరికడితే సాలీనా వెయ్యి నుండి 2 వేల కోట్ల దాకా ఆర్.టి.సి. ఆదాయాలు పెరుగుతాయి. అక్రమ రవాణాను అరికట్టి చట్టాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం తక్షణం అందుకు చర్యలు తీసుకోవాలని సిపియం డిమాండ్ చేస్తున్నది. సరుకుల రవాణా ద్వారానే విమానాలు, రైల్వేలు, రోడ్డు రవాణాలు లాభాలు గడిస్తున్నాయని ప్రపంచ అనుభవాలు తెలియజేస్తున్నాయి. ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. సరుకుల రవాణా చేపట్టడానికి గత అనేక సంవత్సరాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా నేటికీ ప్రభుత్వం అందుకు అనుమతించకపోవడం దిగ్భ్రాంతికరం.

ప్రపంచంలో ఏదేశంలో కూడా రవాణా ఖర్చులలో 40 నుండి 50 శాతానికి మించి ఛార్జీల రూపంలో ప్రయాణీకుల నుండి వసూలు చేయడంలేదు. అనునిత్యం విదేశాల గురించి మాట్లాడే ప్రభుత్వాధినేతలు ఈ విషయంలో విదేశీ అనుభవాలు పరిగణనలోకి తీసుకోవాలి. ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచే ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలి.

ఈ పాటికే విద్య, వైద్యం, విద్యుత్తు, నిత్య జీవితావసర సరుకుల ధరలు అనూహ్యంగా పెరిగి ప్రజలు అల్లాడి పోతున్నారు. ముఖ్యంగా పేద, అసంఘటిత రంగ కార్మికుల వెతలు ఇంతఅంత కాదు. బస్ ఛార్జీల పెరుగుదల ప్రధానంగా వీరి నడ్డి విరుస్తున్నది. ప్రైవేటు బస్‌ల అక్రమ రవాణా అరికట్టడంతో పాటు ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలని, బస్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని సిపియం డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)

రాష్ట్ర కార్యదర్శి